www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 2 ఆగస్టు 2023

విద్యకు సిఎం జగన్ అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-గోపాలపురం:

విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత సిఎం జగన్ ఇస్తున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన వారిని ఆణిముత్యాలుగా ఎంపికైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో వారిని ప్రోత్సహించేందుకు విద్యార్థులకు మొదటి స్థానంలో బదులుగా రూ.15 వేలు, రెండవ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.10వేలు, మూడో స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.5వేలు చొప్పున మొత్తం విద్యార్థులకు రూ.1 లక్షాయాభై వేలు నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులను సన్మానించి మెమెంటోలు అందజేశారు. వారితో పాటు తల్లిదండ్రులను కూడా ఘనంగా సన్మానించారు.

శాంతించిన గోదావరి

- ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 8 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- లంక గ్రామాల రాకపోకలకు ఊరట

ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి వరద నీటి ప్రవాహం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి నది వరద శాంతించింది. గడిచిన 24 గంటలుగా క్రమ క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు రాష్ట్రంలోనూ వర్షాలు తోడవటంతో గత కొన్ని రోజులుగా వరద ఉధృతి క్రమ క్రమంగా పెరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద ఉధృతి తగ్గింది. భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం 6.00 గంటలకు 28.70అడుగుల నీటిమట్టం నమోదైంది. 24 గంటల క్రితం అక్కడ 39.90 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విదితమే. సుమారు 11.20 అడుగులమేర నీటిమట్టం తగ్గింది. క్రమ క్రమంగా తగ్గుముఖం పట్టడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పరివాహక ప్రాంత ప్రజలు కొంత ఊరట లభించింది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద10.70అడుగుల నీటిమట్టం నమోదైంది. 24 గంటల క్రితం అక్కడ 14.60 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విదితమే. 3.90 అడుగుల నీటిమట్టం తగ్గింది. మధ్యాహ్నం 1 గంటలకు 11.70 అడుగులనీటిమట్టం నమోదై ప్రవాహ వేగం తగ్గటంతో మొదటి ప్రమాద హెచ్చరికను మధ్యాహ్నం 2 గంటలకు ఉపసంహరించినట్లు బ్యారేజీ హెడ్ వర్క్ ఎఇ కాశీ విశ్వేశ్వరరావు ప్రకటించారు. అక్కడి 175 గేట్ల ద్వారా మిగులు జలాలు 8.93లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రానికి విడుదల చేస్తున్నారు.తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 11,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 13.93 మీటర్లు నీటి మట్టం ఉంది. గత 10 రోజులుగా వరద ప్రవాహం తగ్గుతూ.. పెరుగుతూ కొనసాగింది. నది వరదకు స్థానికంగా కురుస్తున్న వర్షాలు తోడవటంతో ప్రవాహ ఉధృతి మరింత పెరిగింది. ఎగువ రాష్ట్రాల్లో వర్షాల నేపధ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తమై మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. కాటన్ బ్యారేజీ వద్ద 11.75 అడుగుల ఎత్తున నీటిమట్టం చేరితే అధికారుల గణాంకాల ప్రకారం కొనసీమ జిల్లాల్లో 7 గ్రామాలు, 13.75 అడుగులకుచేరితే 13 గ్రామాలు ముంపునకు గురవుతాయని అంచనా. అయితే క్షేత్రస్థాయిలో పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించేపృటికే పలు కాజ్‌వేలు ముంపునకు గురవటంతో లంక గ్రామాల రాకపోకలకూ ఇబ్బందులు తలెత్తాయి. రెండోప్రమాద హెచ్చరిక జారీ చేసేపటికే సుమారు 30 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజలు, అధికారులు పడవలపై రాకపోకలు చేశారు. మరో వైపు బలహీన ఏటిగట్లు కంటిమీద కునుకులేకుండా చేశాయి. ఏడాది క్రితం కోనసీమలో సిఎం జగన్ పర్యటించారు. అనేక హామీలు గుప్పించారు. గడిచిన ఏడాదిగా హామీలు ఆచరణలో అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం తగ్గుముఖం పట్టడంతో కొంత ఊరట లభించింది. తిరిగి మళ్లీ ఈ నెలలో వరదలు వచ్చే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిన గతంలో ఇచ్చిన హామీలు అచరణలో అమలు చేయాలని కోరుతున్నారు.

వైద్య రంగంలో నర్సుల పాత్ర కీలకం

హోం మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి-గోపాలపురం

క్యాపింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి వనిత

నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైనదని, వైద్య రంగంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. గోపాలపురం నియోజకవర్గం గోపాలపురంలోని కొండవీటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థుల క్యాపింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంగళవారం కొండవీటి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆవరణలో క్యాపింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోం మంత్రి సమక్షంలో 39 మంది నర్సింగ్ విద్యార్థులు చేతిలో కొవ్వొత్తులు పట్టుకుని నర్సింగ్ ప్రతిజ్ఞ చేసి, క్యాప్ లు ధరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ సమాజంలో పేదలు, ధనికులు అనే తేడా లేకుండా రోగులకు సేవలు అందించాలని సూచించారు. కొవ్వొత్తిలా తాను కరుగుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా సేవలు అందించాలని కోరారు. కొండవీటి విద్యా సంస్థలు వివిధ రంగాల్లో సేవలందించేందుకు విద్యార్థులను సమాజానికి అందిస్తోందన్నారు. అటువంటి సంస్థకు తాను ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించడం గర్వకారణమన్నారు. క్యాపింగ్ వేడుకల అనంతరం కొండవీటి విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది అంతా కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జొన్నకూటి సునీత పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కరస్పాండెంట్ కె.ఆశీర్వాదం, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సునీత, జంగారెడ్డిగూడెం నర్సింగ్ సూపరింటెండెంట్ సామ్రాజ్యం, గోపాలపురం వైసిపి నాయకులు వెలగా శ్రీరామమూర్తి, కూసం రామ్మోహన్ రెడ్డి, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, ఖాదర్ వలీ, గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మేర్సి, కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, లక్ష్మీ సునీత, సంపత్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని 6 ప్రాథమిక వ్యవసాయ సొసైటీలల్లో నూతన ఛైర్మన్లు, సభ్యులుగా ఎన్నికైన వారికి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారికి అభినందనలు తెలిపారు. రైతులకు, ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాల సూచించారు. నూతనంగా ఎన్నికైన వారి వివరాలు: కొవ్వూరు పట్టణంలోని శ్రీరామ ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీకి ఛైర్మన్‌గా అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర ఎన్నికయ్యారు. పశివేదల సొసైటీకి వేములపల్లి రామారావు, దొమ్మేరు సొసైటీకి ముదునూరి సూర్యనారాయణ రాజు, ఆరికరేవుల సొసైటీకి చావా పేర్రాజు, మానికొండ సొసైటీకి గంగిశెట్టి వీర వెంకట రమణమూర్తి, కాపవరం సొసైటీకి సత్యనారాయణ నూతన ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. అలాగే మార్కొండపాడు సొసైటీ సభ్యులుగా తాడేపల్లి శ్రీనివాసరావు, అంబటి మురళీమోహన్.. కాపవరం సొసైటీ సభ్యులుగా కంచుమర్తి బాలశంకర్, వెంపాటి సత్యనారాయణ లు ఎన్నికయ్యారు.

పలుచోట్ల గడప..గడపకూ..

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 112 వ రోజు కొవ్వూరు పట్టణం 10 వ వార్డులో హోంమంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. ఈ మూడు సంవత్సరాలు కాలంలో సిఎం జగన్ గారు అందించిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను మంత్రి తానేటి వనిత ఆదేశించారు.

గోకవరం.. మండలంలోని తంటికొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ భర్త అప్పన్న దొర ఆధ్వర్యంలో మంగళవారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్య ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంఎల్ఎ సంబంధిత అధికారులకు సమస్య పరిష్కార నిమిత్తం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

9783 ఇళ్లలో ఓటర్ల సర్వే

ప్రజాశక్తి-కొవ్వూరురూరల్

కొవ్వూరు నియోజకవర్గం లో గత జూలై 31వ తేదీ వరకు జరి గిన డోర్ టూ డోర్ సర్వేలో 73056 ఇళ్లకు గాను 9783 ఇళ్లను సర్వే చేసి 22557 ఓట్లను గుర్తించామని కొవ్వూరు ఆర్డీఒ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఎస్.మల్లి బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో రాజకీయ పార్టీ ప్రతినిధులు, జెవిఎస్. చౌదరి, కె.రామకష్ణ, బి.ము త్యాలరావు, తదిత రులు పాల్గొన్నారు.

జలజీవన్‌తో ఇంటింటికీ తాగునీరు

ప్రజాశక్తి -గోకవరం

వీరలంకపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అల్లాడ రాంబాబు ఆధ్వర్యంలో రూ.22 లక్షలు వ్యయంతో జలజీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు నిర్మించేందుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులుగా గోకవరం మండలం సచివాలయలు కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలోని మంచినీటి కుళాయిలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైసిపి గోకవరంటౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న మునిసిపల్ ఛైర్మన్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

ప్రజాశక్తి -నిడదవోలు

రోటరీ క్లబ్ (నిడదవోలు) ఆధ్వర్యంలో తిమ్మరాజు పాలెంలో పేద మహిళలకు చీరలు అందజేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన రోటరీ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, గర్భిణిలు, బాలింతల పౌష్టికఆహారం గురించి వివరించారు. మునిసిపల్ ఛైర్మన్ భూపతి ఆది నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత పారిశుధ్యం, మొక్కలు నాటాల న్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణిచేశారు. దాత బలగం అప్పారావు రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ మరియు గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు (నిడదవోలు) వారిని మునిసిపల్ ఛైర్మన్, రోటరీక్లబ్ అధ్యక్షులు ప్రశంసించా. కార్యక్ర మంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పొలదాసు శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ నిడదవోలు కార్యదర్శ గుంటుపల్లి నాగవెంకట శివ కుమార్, కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్ కేదారిశెట్టి రవి కుమార్, ట్రెజరర్ కాళ్ళ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



రసాభాసగా 'ఉండ్రాజవరం' మండల సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన జరిగిన ఉండ్రాజవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాసగా జరిగింది. వివిధ శాఖల మండల అధికారులు వారి వారి శాఖలలో నిర్వహిస్తున్న ప్రగతిని చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు అవమాన పరుస్తున్నారని కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు లు ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. ఎంపిడిఒ జివిఎస్‌కె. రాజు మాట్లాడుతూ నాయకులకు, అధికారులకు మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని, ప్రోటోకాల్ సమస్య లేకుండా ఇకపై ప్రతి సమావేశం నిర్వహించే బాధ్యత తనపై ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, మండల కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'బొడ్డు' ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం



రామచంద్రపురంలో నేతలతో బొడ్డు వెంకటరమణ చౌదరి

ప్రజాశక్తి-సీతానగరం

సీతానగరం మండలంలో రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు భరోసా మహాశక్తి కార్యక్రమం ప్రారంభించారు. పురుషోత్తపట్నం నుంచి ప్రారంభమైన మహాశక్తి రామచంద్రపురం, వంగలపూడి గ్రామాల్లో మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో లో ఉన్న మహిళా పథకాలను వివరించారు. గ్రామాల్లో స్థానిక టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ ఈ వారంలో జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పురుషోత్తపట్నం పర్యాన ఖరారైందని తెలిపారు. అధికార పార్టీ అరాచకాలను తిప్పికొట్టేందుకు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని తెలిపారు. అనంతరం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. రాజానగరం నియోజకవర్గంలో టిడిపి గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. **గోకవరం :** తిరుమలయపాలెం గ్రామంలో మంగళ వారం మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షులు మంగరౌతు రామకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పాల్గొని మాట్లాడుతూ మహానాడు వేదికలో ప్రకటించిన మహాశక్తి మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అడపా భరత్ బాబు, ఉంగరాల రాము, కొండబాబు, పురం శెట్టి శివాజీ మహిళలు పాల్గొన్నారు. **పెరవలి :** మండలం అన్నవరప్పాడు గ్రామంలో మంగళవారం టిడిపి 'మహాశక్తి పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి, గోపవరం సర్పంచ్ అరేపల్లి భాగ్యలక్ష్మి, కరుటూరిదేవి దొమ్మేటి దేవి, దత్తి కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు

రాజేంద్ర ప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నందు శెట్టిబలిజ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్ తణుకు నియోజకవర్గం పరిశీలకులు ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా పెరవలి గ్రామ వైసిపి నాయకులు మంగళవారం సన్మానించారు అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తనకు వచ్చినటువంటి పదవికి వన్నె తెచ్చే విధంగా కష్టపడి పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అంజిబాబు, ఏడిద సత్యనారాయణ, రాజయ్య నాయుడు, రమేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సమస్యలపై రైతుల ధర్నా

ప్రజాశక్తి -చాగల్లు

చాగల్లు సబ్‌స్టేషన్ వద్ద ధర్నాచేస్తున్న రైతులు

విద్యుత్ సరఫరా తదితర సమస్యలపై చాగల్లు సబ్‌స్టేషన్ వద్ద చాగల్లు సబ్‌స్టేషన్ వద్ద రైతులు మంగళవారం ధర్నా నిర్వహించారు. మండలలో చాగల్లు, నెలటూరు గ్రామాల రైతులకు విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని, సుమారు పది రోజుల నుండి బ్రేక్ డౌన్ పేరుతో విద్యుత్ ఇవ్వటం లేదని, నెలటూరు ఫీడర్ లోని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, చాగల్లు సబ్‌స్టేషన్ వద్ద వద్ద చాగల్లు, నెలటూరు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, మండలం నాయకులు కంకటాల బుద్ధుడు, రైతులు కొటారు నాగేశ్వరరావు, కోడూరి రామకృష్ణ, నిడదవోలు వెంకట రాయుడు, తాళ్లూరి రామకృష్ణ, ఉప్పులూరి రామకోటేశ్వరరావు, వీరవల్లి రాఘవులు, వీరవల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దమనకాండపై నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

యర్నగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మణిపూర్ దమనకాండపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. మణిపూర్ ఘటనలపై జిల్లాలో మంగవారం పలువురు నిరసన తెలిపారు.

దేవరపల్లి : మణిపూర్ దమనకాండపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో యర్నగూడెం గ్రామంలో నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు. గోపాలపురం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ షేక్ గఫూర్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనల్లో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బస్ స్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి రాజ్యాంగేతర శక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ దేవరపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు ఇర్లపాటి డేవిడ్ రాజు, సెక్రటరీ శామ్యూల్ రాజు, ఆర్‌సియమ్ ఫాదర్ దానియేలు, ట్రెజరర్ శేఖర్ బాబు, ఎ.దానియేలు, ఎమ్.విల్సన్, జయానందబాబు, సాల్మన్ రాజు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు. **పెరవలి:** మణిపూర్‌లో కొనసాగుతున్న దారుణాల పట్ల కేంద్ర, రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాల పాలన తీరు చాలా బాధాకరమని తూర్పు గోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. ముక్కామల లో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. **నిడదవోలు:** మండలంలో సమిశ్రగూడెం గ్రామంలో మంగళవారం ఇటీవల మణిపూర్లో చోటుచేసుకున్న ఘటనలకు కారకులైన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామ మహిళలు యువకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కెవిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు, కర్రేక సామ్రాజ్యం. చోళ్ళ ఇమ్మాన్యుల్ , పద్మావతి, రాధా, బేబీ మాణిక్యం, వెంకాయమ్మ రవికళ, రూపవాణి, విజయ లక్ష్మి, రమేష్, ప్రదీప్ కుమార్ తది తరులు పాల్గొన్నారు

సమిశ్రగూడెంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-కడియం

ద్వారకా తిరుమల శ్రీవారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు కడియం మండలంలోని వేమగిరి గ్రామానికి చెందిన సురపరెడ్డి జానకిరామయ్య రూ.లక్ష విరాళం అందజేశారు. ముందుగా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న జానకి రామయ్య అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతకు ఆలయ ఎఇఒ పి.నటరాజారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

దాతకు బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ అధికారి

'మానవత'కు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-తాళ్లపూడి

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి మండల శాఖ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తతంగా నిర్వహించేందుకు మండల శాఖ గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్దన్‌రావు రూ.లక్ష విరాళాన్ని మంగళవారం మానవతా అధ్యక్షులు సాయన సుబ్బారావుకు అందజేశారు. జనార్ధన్‌రావు మాట్లాడుతూ మానవతా వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ ఆశయమని అన్నారు. అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ మండల మానవతా శాఖ కార్యక్రమాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న సింహాద్రి జనార్ధన్‌రావు ఔదార్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల శాఖ కార్యదర్శి తిగిరిపల్లి దోశయ్య, కోశాధికారి అప్పన హనుమంతరావు, ఇసి నెంబర్ సనపల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

వరద బాధితులకు దుప్పట్లు అందజేస్తున్నచందన నాగేశ్వర్

రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్, వైసిపి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మంగళవారం ఆయన సొంతఖర్చుతో 300మందికి పైగా వరద బాధితులకు దుప్పట్లు అందజేశారు. ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతిలో లంక గ్రామాలైన కేతా వారి లంక, వేదుమల్ల లంక, బ్రిడ్జ్ లంక వంటి ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. దీంతో అక్కడి స్థానికులకు మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద పునరావాసం కేంద్రాలు ఏర్పాటు చేశారు. గతంలో స్థానిక వైసిపి నాయకులతో కలిసి చందన నాగేశ్వర్ పరిశీలించారు. ఎటువంటి అవసరం ఉన్న అందరికి అందుబాటులో ఉంటానని వారికి తెలియజేసారు. వరద ప్రభావం వలన సర్వం కోల్పోయమని కప్పుకోవటానికి దుప్పట్లు కావాలని వారు కోరారు... తన స్వీయ నిధులతో ఏర్పాటు చేస్తానని చందన నాగేశ్వర్ హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని నెరవేర్చారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ పాలిక శ్రీను, అంగాడా సత్యప్రియ, పడమట. కామరాజు, షేక్ ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

విద్యాభివృద్ధికి దాత కిరణ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

విద్యాభివృద్ధికి దాత, సామాజికవేత్త కంటిపూడి కిరణ్ కుమార్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఇఒ వి.లజపతిరాయ్ అన్నారు. మంగళవారం దుళ్ల నెంబర్ .1 మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు 600 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.. వీటిని దాత కిరణ్ కుమార్ సమకూర్చగా విద్యార్థులకు ఎంఇఒ పంపిణీ చేశారు. అలాగే ఇదే పాఠశాల నుంచి నవోదయ కు ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు కిరణ్ కుమార్ చేతుల మీదుగా రూ.3 వేలు నగదు బహుమతి గా అందజేశారు. దాత కిరణ్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఈ స్కూల్లోని పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం కోసం ఉపాధ్యాయ బృందం అహర్నిశలూ పాటు పడుతున్న వైనం చూసి తాను స్ఫూర్తి పొందడం ద్వారా ఈ కార్యక్రమాలు చేపడు తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ లజపతిరాయ్, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, పాఠశాల కమిటీ ఛైర్మన్ వీర బ్రహ్మం, కంటిపూడి సాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



వినతిపత్రం అందజేస్తున్న సువర్ణరాజు తదితరులు

రోడ్ల మరమ్మతులపై వినతి

ప్రజాశక్తి -దేవరపల్లి

త్యాజంపూడి నుంచి యాదవోలు వరకు గల రోడ్డు అత్యంత దారుణంగా ఉండడం వలన జన సేన పార్టీ గోపాల పురం నియోజక వర్గ నాయకులు దొడ్డి గర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో ఇటీవల పాదయాత్ర చేశారు. దీనికి సంబంధించి మంగళవారం దేవరపల్లి డిప్యూటీ తహశీల్దార్‌కు నియోజకవర్గ ఎంఎల్ఎకు, జిల్లా కలెక్టర్‌కు, రెవిన్యూ డివిజనల్ అధికారికి, డిఇకి ప్రజల అవస్థలు, రోడ్ల మరమ్మతులు గురించి రాత పూర్వకంగా అర్జీ అందజేశారు. కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు , మండల అధ్యక్షులు గణేష్, యాదవోలు అధ్యక్షులు అనిశెట్టి శ్రీను, యార్నగూడెం అధ్యక్షులు పుట్ట కాశీ, త్యాజంపుడి అధ్యక్షులు దాసం శ్రీనివాస్ ,వీరమహిళలు మాధవి,సీత తదితరులు పాల్గొన్నారు.

మిషన్ మోడ్‌లో జగనన్న సురక్ష అమలు

నెల రోజుల్లో 2,68,326 దరఖాస్తుల పరిష్కారం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలో మిషన్ మోడ్‌లో 2,68,326 సేవా విజ్ఞప్తులను పరిష్కరించామని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ స్పందనహాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 23న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం ప్రారంభించారన్నారు. జులై 31 వరకు కొనసాగిందన్నారు. 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జిల్లాలోని 620 సచివాలయాల పరిధిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి సేవలు అవసరమైన వారిని గుర్తించారన్నారు.

1,23,687 ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు జారీ

సాధారణంగా జిల్లాలో నెలకు సగటున 10 వేల నుంచి 11 వేల వివిధ రకాల సర్టిఫికెట్లను అందిస్తామన్నారు. అయితే నెల రోజుల పాటు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మిషన్ మోడ్‌లో 2.30 లక్షలకుపైనే ఉచితంగా సర్టిఫికెట్లు అందించామన్నారు. అర్హత ఆధారంగా దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు తెలిపారు. 1,23,687 ఇంటిగ్రేటెడ్ క్యాస్ట్ సర్టిఫికెట్లు, 1,13,653 ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారీ చేశామన్నారు. ఆధార్ కార్డుతో మొబైల్ నంబర్ అనుసంధానానికి సంబంధించి 10,911 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. కాకినాడ అర్బన్(29,703), ప్రత్తిపాడు (24,060), తాళ్లరేవు (15,736), కాజులూరు (15,085), కాకినాడ రూరల్ (15,067) తొలి అయిదు స్థానాల్లో నిలిచినట్లు వివరించారు.

జెకెసి కింద 5,076 గ్రీవెన్స్‌లు

జగనన్నకు చెబుదాం(జెకెసి-1902) కార్యక్రమం కింద మొత్తం 5,076 గ్రీవెన్స్‌లు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. వీటిలో 84 శాతం అర్జీలను పరిష్కరించామన్నారు. ఎక్కువగా రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్, పోలీస్ శాఖల పరిధిలో అర్జీలు వచ్చినట్లు వివరించారు. రెవెన్యూకు సంబంధించి ఎక్కువగా సివిల్ వివాదాలపై అర్జీలు వస్తున్నందున మండలస్థాయిలో తహశీల్దార్, సిఐ, ఇఒపిఆర్‌డిలతో ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేశామన్నారు.

నేరాలు ఘోరాలు

వంట కాలువలో గుర్తు తెలియని యువకుని మృతదేహం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం పోలీస్ స్టేషన్ పరిధిలో గల తాడిపల్లిలోని పంటకాలువలో గుర్తు తెలియని యువకుని మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. విఆర్‌ఒ శ్రావణి ఫిర్యాదు మేరకు ద్రాక్షారామ ఎస్ఐ బి.వినోద్ ఈ మేరకు కేసు నమోదు చేశారు. మృతుని వయస్సు 30 ఏళ్లు ఉంటుందని, మృతదేహంపై జీన్ ప్యాంటు, గోధుమ, నీలిరంగు కలిసిన చారల చొక్కా ఉందన్నారు. వివరాలు తెలిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

బైకుల చోరీ కేసులో రామచంద్రపురం పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. వారి నుంచి 30 బైకులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి ప్రసాద్, సిఐ దుర్గారావు ఈ వివరాలను వెల్లడించారు. తోట వారి వీధికి చెందిన గోరస శ్రీనివాసు, గణేష్ నగర్‌కి చెందిన వడగన శంకర్‌దుర్గ, వెల్ల గ్రామానికి చెందిన శీలి మహేష్ వ్యసనాలకు బానిసయ్యారు. ఈ క్రమంలో బైకులు దొంగిలించి అమ్ముకుంటూ జలసాలు చేస్తున్నారు. దొంగిలించిన బైకులను అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసును చేదించిన పోలీసులను ఎస్‌పి అభినందించారని సురేష్‌బాబు తెలిపారు.

సారా కేసులో ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం

సారా బట్టీలపై దాడుల్లో పరారిలో ఉన్న ఆరుగురిని అరెస్టు చేశామని దేవరపల్లి ఎస్ఇబి సిఐ డి.సుధా తెలిపారు. మంగళవారం ఎస్ఇబి సిఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భీమోలులో జూలై 26న సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. ఆ దాడులలో 225 లీటర్ల సారాను, 2,800 బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేయగా, ఆరుగురు పరారయ్యారు. వారిని మంగళవారం అరెస్టు చేశామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల శివార బైకుపై వెళ్తున్న భార్యాభర్తలను ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొంది. ఈ ఘటనలో నీరుకొండ వెంకటేశ్వర రావు(62) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది నల్లజర్ల పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురానికి నీరుకొండ వెంకటేశ్వరరావు, భార్య శివరాణితో బైకుపై నల్లజర్ల మండలం పుల్లలపాడుకు బయలుదేరారు. పుల్లలపాడుకు చేరుకునే సరికి శ్రీనివాస థియేటర్ సమీపంలో టాటా ఏస్ వాహనం వీరి బైకును ఢీకొంది. వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర శివరాణిని తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. నల్లజర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యానాం వార్తలు

ఉన్నతాధికారులతో సిఎం సమీక్ష

పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి ఆయా శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొని పలు అంశాలను చర్చించారు. మల్లాడి మాట్లాడుతూ ఓఎన్‌జిసి అందించే నష్టపరిహారం మత్స్యకారులందరికీ ఆంధ్ర తరహాలోనే అందించేందుకు సిఎం అంగీకరించారన్నారు. ఎంపిక చేసిన జాబితాను పునర్విచారణకు ఆదేశించారన్నారు. అంబేద్కర్ విజ్ఞాన్ భవన్‌లో నిరుద్యోగులకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది, కో-ఆపరేటివ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, ఇతర సమస్యలపై చర్చించినట్టు తెలిపారు.

తగ్గుముఖం పడుతున్న వరద

యానాంలో వరద ప్రవాహం సోమవారం రాత్రి నుంచి తగ్గుముఖం పట్టింది. మంగళవారం రాత్రికి సాధారణ స్థాయికి చేరుకుంది. స్థానిక జండా స్తంభం సమీపంలో మోకాళ్ల లోతు వరద నీరు ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాజీవ్ పార్క్, శివమ్ బాత్ వద్ద బురద మట్టి చేరింది.గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

కనీస వేతనాల కోసం క్లాప్ డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

కనీస వేతనాలు, వారాంతపు సెలవుల కోసం కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో సేవలు అందిస్తున్న క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహన డ్రైవర్లు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జిఒ 7 ప్రకారం రూ.18,500 వేతనం ఇవ్వాలని, వారాంతపు సెలవులు, 15 క్యాజువల్ లీవులు అమలు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎం.శివశంకర్, సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో తడి, చెత్త పొడిచెత్త సేకరణకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. అయితే వాహన డ్రైవర్స్‌కు మాత్రం జీతాలు, సౌకర్యాలు అమలు కావట్లేదన్నారు. థర్డ్ పార్టీ కాంట్రాక్టు పేరుతో మున్సిపల్ అధికారులు క్లాప్ డ్రైవర్స్ సమస్యలపై స్పందించకపోవడం శోచనీయమన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని జిఒ ప్రకారం కనీస వేతనం అమలు చేయాలన్నారు. వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు, ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐను సక్రమంగా చెల్లించాలని, ప్రతి నెలా 5లోపు జీతాలు చెల్లించాలన్నారు. క్లాప్ డ్రైవర్స్ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి.గంగాధర్, ఎన్.సూరిబాబు, టి.శ్రీనివాస్, ఎన్.గంగాధర్, టి.సూరిబాబు, అప్పన్న, కె.రాము, వెంకటరమణ, ఇస్మాయిల్, రామారావు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. ఆప్కోస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు మందపల్లి సూర్య ప్రకాష్, వసాది లోకేష్, సత్యానందం సంఘీభావం తెలిపారు.

ధర్నా చేస్తున్న క్లాప్ డ్రైవర్లు

అక్రమ మైనింగ్‌పై చర్యలు కోసం ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

రామేశంపేట మెట్టపై జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఆర్‌డిఒ జె.సీతారామారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడారు. ఈ విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల వైఖరి దొందూదొందే అన్న చందంగా ఉందన్నారు. 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ పేద దళితులకు 960 ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. ఈ భూమిలో సాగు కోసం బోరు బావులు కూడా ఏర్పాటు చేశారన్నారు. ఈ భూమిలో అక్రమ మైనింగుకు టిడిపి హయాంలో తెర లేపగా వైసిపి ప్రభుత్వంలోనూ కొనసాగుతుందన్నారు. మైనింగ్ మాఫియా పై క్రిమినల్ కేసులు పెట్టి, అక్రమంగా దోచుకున్న సొమ్మును రాబట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రాజబాబు, బి.రమేష్, ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, పిడిఎస్‌యు నాయకులు కడితి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కేంద్రం చేతకాని తనంతోనే మణిపూర్ హింస

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కేంద్రం చేతకాని తనంతోనే మణిపూర్‌లో హింస చెలరేగిందని కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి రాంబాబు, కాకినాడ సిటీ అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు, నూకరాజు, ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద మణిపూర్ ఘటనపై కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. పార్టీ కార్యాలయం నుంచి కల్పనా సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మణిపూర్ ఘటనపై పార్లమెంట్లో కొత్తగా ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో మైనార్టీ క్రిస్టియన్స్ ఓట్లను ఆ పార్టీల నాయకులు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరురాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం : మణిపూర్ హింసను నిరసిస్తూ తొండంగిలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. శృంగవృక్షం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ సాగింది. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్‌పికి 12 వినతులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకు ఎస్‌పి సతీష్‌కుమార్ నిర్వహిస్తున్న డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమానికి 12 మంది ఫిర్యాదు చేశారు. ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి కాలర్‌తో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నామన్నారు. సమస్య పరిష్కారం అయ్యేలా జిల్లా పోలీసు కార్యాలయం నుంచి సంబధిత పోలీసు అధికారులను సమన్వయం చేస్తున్నామన్నారు. ఆరు వారాల్లో అందిన 86 ఫిర్యాదులలో 58 పరిష్కరించామన్నారు.

పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - కాజులూరు

ఇటీవల అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను శాస్త్రవేత్తల బృందం మంగళశారం పరిశీలించింది. కరప ఎడిఎ బాబూరావు ఆధ్వర్యంలో ఆర్యవటం, గొల్లపాలెం, శెలపాక, జగన్నాథగిరి గ్రామాల్లో బృందం పర్యటించింది. ఈ సందర్భంగా మార్టేరు ప్రాంతీయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎంవి.కృష్ణాజీ మాట్లాడారు. వర్షాలకు నారుమళ్లు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వీటిని సంరక్షించుకోవడానికి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎస్.బాలాజీనాయక్, మొక్కజొన్న పరిశోధన స్థానం శాస్త్రవేత్త పి.భరతచంద్ర, కాకినాడ కేంద్రం ఎడిఎ పి.మాధవి సచివాలయ సహాయకులు శిరీష పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దొంగ ఓట్ల సృష్టి

కాకినాడ కార్పొరేషన్ : ఓటమి భయంతోనే కాకినాడ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని దొంగ ఓట్లు సృష్టిస్తున్నారని మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ కాకినాడ నగరంలో నిష్పక్షపాతంగా జరగట్లేదన్నారు. అధికారులు అధికార పార్టీకి కొమ్ముగాస్తూ దొంగ ఓట్లు చిత్రీకరణకు సహకరిస్తున్నారన్నారు. బూత్ నెంబర్ 56 ప్రతాప్ నగర్, ఓలేటి వారి వీధిలో డోర్ నెంబర్ 8-15-22లో 32 ఓట్లు, డోర్ నెంబర్8-15-23లో 11 ఓట్లు సృష్టించారన్నారు. నగరంలో ఉన్న ఖాళీ స్థలాలపై కూడా డోర్ నెంబర్లు సృష్టించి ఓట్లు నమోదు చేశారన్నారు. ఉపాధి పనుల నిమిత్తం కాకినాడ పోర్టుకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులకు కాకినాడ నగరంలో ఓట్లు నమోదు చేశారన్నారు. దీనిపై టిడిపి నాయకులు ఫిర్యాదు చేస్తున్నా... అధికారుల ఒత్తిడితో బిఎల్‌ఒలు ఫిర్యాదులు స్వీకరించట్లేదన్నారు. నగరంలో ఇప్పటివరకు ఏటువంటి రిపోర్ట్స్ రాజకీయ పార్టీలకు అందించలేదన్నారు. నగరంలో జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్ అవకతవకలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టిడిపి ఫిర్యాదు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, పలివల రవి అనంత కుమార్, ఓమ్మి బాలాజీ, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోవింద రాజు పాల్గొన్నారు.

'ఏటా రూ.1.22 లక్షల మేర లబ్ధి'

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తమ పార్టీ అధికారంలోకొస్తే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.1.22 లక్షలు లబ్ధి చేకూరే విధంగా పథకాలను అమలు చేయనున్నారని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణంలోని 27, 28 వార్డుల్లో 'మహాశక్తి' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడారు. మినీ మేనిఫెస్టోను వివరించారు. ఈ పథకాలపై వార్డుల్లో మహిళా శక్తి సభ్యులతో అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పాటుపడింది టిడిపి మాత్రమేనన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 13 మంది ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నమన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ జిఎస్‌ఎస్.శ్రీనివాసు సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

త్వరలో బిసిల ఆత్మగౌరవ సభ

కాకినాడ : బిసిల ఆత్మగౌరవం పేరుతో త్వరలోనే భారీ ఎత్తున సభ నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు బిసి నాయకులు తెలిపారు. మంగళవారం కాకినాడలోని కేంద్ర తెలుగు జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జాతీయ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడారు. కాకినాడ నగర, రూరల్ పరిధిలో ఉన్న బిసిలకు అత్యున్నతమైన పదవులు కట్టబెట్టిన ఆరుగురుతో పాటు ఆ పదవులు ఎంపికలో కీలక పాత్ర వహించిన కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించనున్నామన్నారు. ఇటీవల రామచంద్రపురం, యానానికి చెందిన బిసి నాయకులకు కాకినాడ నగరంలో సన్మానం చేశారన్నారు. వారి వల్ల ఏ ఒక్క బిసికి ఉపయోగం లేదన్నారు. పంపన రామకృష్ణ మాట్లాడుతూ బిసిల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకే ఈ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో బిసి ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు, నాయకులు గింజాల నాగేశ్వరరావు, గోడి సత్తిబాబు, వాసంశెట్టి భీమరాజు, మాజీ కౌన్సిలర్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్య పరిరక్షణ

పెద్దాపురం : పోషకాహారం ద్వారా మహిళలు, బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఒ జి.ఉష అన్నారు. ఈ నెల 1 నుంచి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక అంకయ్యపేట - మంగళవారపు పేట సెంటర్ లోని బసవేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తక్కువ ఖర్చుతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ ఎ.జ్యోతి, కౌన్సిలర్ ఒ.నూకరత్నం, సూపర్‌వైజర్ వెంటకలక్ష్మి, అంగనవాడీ టీచర్లు పద్మ, మాధవి, ఈశ్వరి, మంగ, జ్యోతి, దేవి, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

సాంబమూర్తి సేవలు మరువలేనివి

పెద్దాపురం : స్థానిక అంకయ్యపేటలోని గాంధీ చేనేత సహకార సంఘం అభివృద్ధికి మేనేజర్ ఆశపు సాంబమూర్తి చేసిన సేవలు మరువలేనివని ఆప్కో మాజీ డైరెక్టర్, ముప్పన్న వీర్రాజు అన్నారు. మంగళవారం గాంధీ చేనేత సహకార సంఘ భవనంలో చేనేత సొసైటీ అధ్యక్షులు తూతిక సత్యనారాయణ అధ్యక్షతన సాంబమూర్తి ఉద్యోగ విరమణ సభను నిర్వమించారు. ఈ కార్యక్రమంలో వీర్రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 37 ఏళ్లపాటు గాంధీ చేనేత సహకార సంఘంలో సేవలందించిన సాంబమూర్తి సేవలను అభినందనీయమన్నారు. ఆయన హయాంలోనే సొసైటీ నూతన భవన నిర్మాణం జరిగిందన్నారు. అనంతరం సాంబమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సభలో కౌన్సిలర్ కట్టా రాజబాబు, చేనేత సహకార సంఘం వ్యవస్థాపక కమిటీ సభ్యుడు నక్కిన పట్టాభిరామయ్య, చేనేత సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ బొమ్మన వీరవెంకటసత్యనారాయణ, సహకార సంఘం డైరెక్టర్లు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వేట్లపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

సామర్లకోట రూరల్ : వేట్లపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దుచేస్తూ కాకినాడ జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వేట్లపాలెం గ్రామ పంచాయితీలో రూ.కోట్లాది నిధుల అవకతవకలు జరిగినట్టు మాజీ సర్పంచి వల్లూరి శేషవేణి ప్రస్తుత సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మిలపై ఇటీవల కాకినాడ డిఎల్‌పిఒకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సామర్లకోట పోలీసుల స్టేషన్‌లో కేసులు నమోదైన విషయం విదితమే. విచారణ నివేదికను అనుసరించి ప్రస్తుత సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మి చెక్ పవర్ రద్దు చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎంపిడిఒ డి.శ్రీలలితకు చెక్ పవర్ ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు అందాయని ఎంపిడిఒ తెలిపారు.

ఆదిత్య ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలకు చెందిన ఆదిత్య ఫార్మసి కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తుమ్మల ఉదయ్‌కుమార్‌కి జెఎన్‌టియుకె డాక్టర్‌రేట్‌ను అందించిందనిఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ ఈశ్వర్ గుప్తా, డాక్టర్ ప్రమీలారాణి నేతత్వంలో ఉదయ్‌కుమార్ సమర్పించిన 'డెవలప్‌మెంట్ ఆఫ్ ఫాస్ట్ డిసాల్వింగ్స్ డోసేజెస్ ఫార్మ్స్ ఆఫ్ బిసిఎస్ క్లాస్ -11 డ్రగ్స్' అనే సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ వచ్చిందన్నారు. ఉదయ్‌కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఫార్మసి కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.సతీష్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

మానవ వనరులతోనే అభివృద్ధి

కాకినాడరూరల్ : మానవ వనరుల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎపి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్, వైసిపి మహిళా విభాగం ఉభయ గోదావరి జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జి జమ్ములమడక నాగమణి పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి ఆలోచించారన్నారు. దీనికి అనుగుణంగా విద్యాభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇంగ్లీష్‌ను పేద విద్యార్థులకు సైతం నేర్చుకునే విధంగా బైజుస్ ద్వారా పాఠాలు బోధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ట్యాబ్లు అందించి కంప్యూటర్ విద్యను కూడా పేద వర్గాలకు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా వైద్య రంగాన్నీ అభివృద్ధి చేస్తున్నారన్నారు.17 నూతనప వైద్య కళాశాలలను ప్రారంభించారన్నారు. పేదలకు విద్య వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారన్నారు.

ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తుని ఎల్ఐసి బ్రాంచ్‌లో భోజన విరామ సమయంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ జి.సత్యనారాయణ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి బోర్డు ఆమోదించిన ఫ్యామిలీ పెన్షన్ విధానాన్ని మార్పులు చేయకపోవడం వల్ల మూడేళ్లుగా 23వేలకు పైగా కార్మికులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం 30 శాతం కుటుంబ పెన్షన్ పెంచుతూ వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణపై చర్చలు ప్రారంభించాలన్నారు. నూతన పెన్షన్ పథకంలో యాజమాన్యం వాటా 10 నుంచి 14 శాతానికి పెంచాలన్నారు. ఎల్ఐసి ఉద్యోగ సంఘ నాయకుడు కెఎన్‌వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు సాయిబాబు, శర్మ, రామసత్యనారాయణ, వరప్రసాద్, శోభన్ కుమార్, బాలసుబ్రహ్మణ్యం, చెక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో సినీ సందడి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కాండ్రకోట పరిసరాల్లో నాలుగు రోజులుగా సినీ సందడి నెలకొంది. ది పెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ సినిమాలో హ్యాపీ డేస్ హీరో వరుణ్‌సందేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. గ్రామీణ వాతావరణం, వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ థ్రిల్లర్ మూవీ నిర్మిస్తున్నట్లు దర్శక, నిర్మాత రాజేష్ జగన్నాథం తెలిపారు. కాండ్రకోట పరిసరాల్లో షూటింగ్‌ను నిర్వహించామన్నారు. మంగళవారం కాండ్రకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నటీనటులను పరిచయం చేశారు.

పారిశుధ్య కార్మికులకు ఇఎస్ఐ పత్రాల అందజేత

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరికీ ఇఎస్ఐ పత్రాలు అందించారు. మంగళవారం సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా చేతుల మీదుగా 30 మంది కార్మికులు ఈ పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఇఎస్ఐ సౌకర్యం కల్పించామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ రాజాకు, కార్యదర్శి రామకృష్ణకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు

పంట రుణాల మంజూరు వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో సొంత భూమి కలిగిన రైతులతో పాటు కౌలు రైతులకు పంట రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జెసి ఎస్.ఇలాక్కియా, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిసిఆర్‌సి కార్డులు, పంట రుణాలు మంజూరు, ఓటర్ల జాబితా తనిఖీ, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే, వాలంటీర్ల ఎడ్యుకేషన్ సర్వే, జెవికె కిట్ల పంపిణీ, ప్రభుత్వ శాశ్వత భవనాల నిర్మాణాల వంటి అంశాలకు సంబంధించిన పురోగతిని క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో 94 శాతం సిసిఆర్‌సి కార్డులను పంపిణీ చేశామన్నారు. ఇంకా అర్హత కలిగిన కౌలు రైతులుంటే గుర్తించి ఈ వారంలోగా కార్డుల పంపిణీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా సొంత భూమి కలిగిన రైతులతో పాటు కౌలు రైతులకు పంట రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకొని నూరుశాతం రుణాలను పంపిణీ చేసేలా చూడాలన్నారు. ఓటర్ల జాబితా తనిఖీలను ప్రణాళికాయుతంగా చేపట్టాలన్నారు. వాలంటీర్ ఎడ్యుకేషన్ సర్వే, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న భవనాలను ఈ నెల 15న ప్రారంభించేలా చూడాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే బిల్స్ అప్‌లోడ్ చేసేలా అధికారులు చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డి, పశుసంవర్థక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాశరావు, ఇన్‌ఛార్జి డిఇఒ జి.నాగమణి, పంచాయతీరాజ్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, ఎల్‌డిఎం ప్రసాద్, డిఎల్‌డిఒలు పి.నారాయణమూర్తి, కెఎన్‌విఎస్.ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న కలెక్టర్ మాధవీలత

పాస్‌పోర్టు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అనంతపల్లి గ్రామం కాపురస్తురాలైన చంద్రమండ సుబ్బలక్ష్మి, భర్త: వెంకటేశ్వరావు అను నా యొక్క **ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.N2431052** గల ఒరిజినల్ పాస్ పోర్ట్ 25-07-2023 తేదీన స్వగ్రామం ఐనా అనంతపల్లి నుండి నల్లజర్ల ఆటో మీదా ప్రయాణం చేస్తుండగా నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది నంబరకు తెలియజేయ వలసిందిగా కోరుచున్నాము.

చంద్రమండ సుబ్బలక్ష్మి
భర్త: వెంకటేశ్వరరావు
అనంతపల్లి, నల్లజర్ల మండలం
తూర్పు గోదావరి జిల్లా
సెల్: 73869 50144

దస్తావేజు పడిపోయినది

పెనుమల్లు గంధిరెడ్డి అనే గంగిరెడ్డి, తండ్రి: సత్తిరెడ్డి అను నాకు చెందిన పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు కాబడిన **దస్తావేజు నెం. 928/2023** ఒరిజినల్ దస్తావేజు ది. 02-05-2023వ తేదీన కవరులో పెట్టుకుని నా ఇంటి నుండి కొత్తపల్లిలోని డిసిసిబి బ్రాంచికి సైకిల్‌పై వెళ్లగా సదరు కవరు బ్యాంకు వద్దకు వెళ్ళి చూడగా దారి మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాలో అందజేయగలరు.

పెనుమల్లు గంధిరెడ్డి @ గంగిరెడ్డి
S/o. సత్తిరెడ్డి, నాగులాపల్లి గ్రామం
యు.కొత్తపల్లి మండలం,
సెల్: 7780661685

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 223/2023
Between:
Randhi Venkata Satyanarayana ...వాది
మరియు
kandula Raghava Kumar ...ప్రతివాది

Defendant: Kandula Raghava Kumar, S/o. Murali Krishna, D.No. 2-40, Revenue Colony, Cheediga, Kakinada Rural Mandal.

సదరు పై నెంబరు దావా గ్రంథమున మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు సమన్లు జారీ చేయించియున్నప్పటికీ తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ది. **21-08-2023** సం॥రం తేదీన **ఉదయం గం॥10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలయును.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎన్.ఎస్.ఆర్.ఎన్.చౌదరి
కాకినాడ. అడ్వకేట్, కాకినాడ.
01-8-23. సెల్: 98482 22565

In The Court Of The Motor Vehicles Accident Claim Tribunal at Vijayawada
M.V.O.P.No.103/2019
Between:
Naradasu Krishnaveni & another ...Petitioner
And
P.Satyakumar & others ...Respondants
To,
1.P.Satyakumar, S/o Bullaiah, Driver of Bus, D.No.3-8-31, Danavaipeta, Rajahmundry
2.Gousulla Mohammad, S/o Ahmadulla, Bus Owner, D.No.46-15-8/1, Danavaipeta, Rajahmundry
Please take notice that the matter is posted to 01-09-2023 for your appearance. The Petitioners are field this OP For Compensation. If you are not attend the Hon'ble Court at 10-30AM On 01-09-2023 Otherwise, The Hon'ble Court Will decide exparte.
Vijayawada
28-07-2023
M.Ramesh, Advocate, Governorpet, Vijayawada-2, Cell:7993051339